ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -284 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 24 ఆగస్టు 2025




# స్వర్ణాంధ్ర సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలి

## వైసీపీ భూతాన్ని భూస్థాపితం చేయాలి

**రాష్ట్రం అభివృద్ధికి వారే అడ్డుతగులుతున్నారు**

**ప్రతిపక్ష పాత్ర దక్కకపోవడంతో విషం చిమ్ముతున్నారు**

**పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో సిఎం చంద్రబాబు**

కాకినాడ, **ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:**
వదల బొమ్మాళీ అంటున్న వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగు కోసం కూడా పది తరాల ముందు ఆలోచించాలన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కకపోవడంతో, అందుకే బయట విషం చిమ్ముతున్నారు. కారు కింద సొంత కార్యకర్త పడినా పట్టించుకోరు. నెల్లూరు వెళ్లి మార్ఫింగ్ ఫొటోలతో ప్రచారం చేశారు. అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. అమరావతికి నిధులు ఇవ్వొద్దని అందరికీ లేఖలు రాశారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తయారు చేస్తాం. అమరావతి, విశాఖ, తిరుపతిని మహానగరాలుగా మారుస్తాం అన్నారు పెట్టుబడులు పెట్టేందుకు వస్తే ఎవరైనా ఆహ్వానిస్తారు. వైకాపా నేతలు మాత్రం పెట్టుబడిదారులను బెదిరిస్తారు. వైకాపా హయాంలో నకిలీ వ్యక్తులకు దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. పింఛన్లు అర్హులకే అందాలి.. అనర్హులకు కాదు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీసేలా విషప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం.. వాళ్లది క్రిమినల్ రాజకీయం అని చంద్రబాబు వైకాపా తీరుపై మండిపడ్డారు.. మిగతాది 2లో...



# మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

## ట్రంప్ ఆంక్షలపై జైశంకర్ రియాక్షన్

**మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి**

**పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్**

**ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు**

**ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్**



2లో.

## రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

**అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్**

**ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన**

**గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని**

**సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి**



2లో.

## తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం




2లో.

**తెలంగాణలో స్థానిక సమరం...**

**బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!**

**రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు**

**బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక**

**42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం**

# అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణం

- **టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు**
- **14 నెలల్లోనే రూ.1.86 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ**
- **తమ ఐదేళ్ల పాలనలో చేసిన అప్పులో ఇది 56 శాతమని వెల్లడి**

**ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:**
ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ఆదాయం తగ్గిపోయి అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన ఆరోపించారు. అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆరోపించారు. కాగ్ లెక్కల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని వివరిస్తూ, టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల కాలంలోనే రూ.1,86,361 కోట్ల అప్పు చేసిందని జగన్ పేర్కొన్నారు. మిగతాది 2లో...





2లో.

## ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

**అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి**

**-తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా**

**అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్**

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

**వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**

హైదరాబాద్, **ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:**ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. మిగతాది 2లో...



## ఏపీ మంత్రులకు చంద్రబాబు ర్యాంకులు..



2లో.

**ఫైల్ క్లియరెన్స్ ఆధారంగా ర్యాంకుల కేటాయింపు**

**మొదటి స్థానంలో మంత్రి రామానాయుడు**

**చివరి స్థానాల్లో కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్**


## 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

**కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి**

**మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ**

**మల్కాజిగిరి సమస్యలపై చర్చ**

హైదరాబాద్, **ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:** బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిగతాది 2లో...



# స్వర్ణాంధ్ర సాధనలో ప్రజలుభాగస్వాములు కావాలి

(మొదటి పేజి తరువాయి)

స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజల సహకారం, భాగాస్వామ్యంతోనే దీనిని సాధించగలమని అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. దీనిని విస్మరించడం వల్లనే అంటు- వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇందుకు ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అన్నారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ.. చెత్త మాత్రం తీయలేదు. ప్రజారోగ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తాం. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నాం. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పెద్దాపురంలో

100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. సంపద సృష్టించడం.. ఆదాయాన్ని పెంచడం మాకు తెలుసు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదు. నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారు.. చేసి చూపించాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యింది. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో నగదు జమచేస్తున్నాం. రాష్ట్రంలో 40వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు. ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్ని వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నాం. పీ-4 ద్వారా పేదప్రజలను ఆదుకుంటు-న్నాం. పేదలపై పన్నుల భారం తగ్గించాలని కేంద్రం యోచిస్తోందని సీఎం తెలిపారు. వైకుంఠపాళి ఆటలు మన రాష్ట్రానికి వద్దు. మనకు అభివృద్ధి కావాలి.. పేదరికం పోవాలి. పేదవాళ్లకు సాయం చేసేందుకు మార్గదర్శులు ముందుకు రావాలి. పెద్దాపురం నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. ఎన్నికల ముందు పింఛన్ల పేరుతో ఎండల్లో తిప్పి వృద్ధుల మరణానికి కారణమయ్యారు. కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ఎగతాళి చేశారని, వాటిని అమలు చేయడం సాధ్యం కాదన్నారని, అయితే తాము వాటిని అమలు చేసి చూపించామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో ప్రతిఒక్కరి మోహంలో ఆనందం చూడాలని కోరుకుంటు-న్నట్టు- తెలిపారు. ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది కానీ చెత్త ఎత్తే కార్యక్రమం చెయ్యలేదు. కూటమి ప్రభుత్వం ఏడు నెలలుగా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇంట్లో చెత్త బయట పడేయటం వలన అంటూ వ్యాధులు ప్రభలుతున్నాయి. అక్టోబర్ రెండో తేదీలోపు 85టన్నుల చెత్తను సేకరిస్తాం. టీ-డీపీ, జనసేన, బీజేపీ కలిసి ఏర్పాటు- చేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. 2047 నాటికి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి మోహంలో ఆనందం చూడాలి

# మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

న్యూఢిల్లీ, **ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని

విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ-ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.

మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

బెంగళూరు, **ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:**

ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లు చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని

రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

# 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

(మొదటి పేజి తరువాయి)

కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని

ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు.అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-oదని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిపెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు- చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

# అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణం

(మొదటి పేజి తరువాయి)

తమ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన మొత్తం అప్పులో ఇది 56 శాతానికి సమానమని ఆయన పోల్చి చెప్పారు. ఎన్నికల ముందు రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని, అప్పులను తగ్గిస్తామని హామీ ఇచ్చిన టీడీపీ కూటమి, ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఇంత భారీగా అప్పులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.

రాష్ట్ర ఆదాయ వృద్ధి రేటుపై కూడా జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత రాబడుల (పన్ను, పన్నేతర) వృద్ధి కేవలం 3.08 శాతంగానే నమోదైందని తెలిపారు. దేశ జీడీపీ వృద్ధి 9.8 శాతంగా, కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతంగా ఉన్నప్పుడు, రాష్ట్ర ఆదాయ వృద్ధి ఇంత తక్కువగా ఉండటం ఆర్థిక మందగమనానికి సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 12.02 శాతం వృద్ధి చెందుతోందని ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఈ లెక్కలు చెబుతున్నాయన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) మొదటి నాలుగు నెలల్లో కూడా పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని జగన్ విమర్శించారు. వినియోగానికి సూచికలైన జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని ఆయన వివరించారు. రాబడులు పడిపోవడం, అప్పులు ఖగోళ వేగంతో పెరగడం చూస్తుంటే, ప్రభుత్వం తన పాలనా విధానాలపై తీవ్రంగా పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని జగన్ హితవు పలికారు.

# రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

న్యూఢిల్లీ, **ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:**

భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు.అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు.భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

(మొదటి పేజి తరువాయి)

ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ-టీ-లో -క్రై-మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్ప అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

# తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం

**ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరఫున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది.రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది.ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.

## నాణ్యమైన విద్య బోధన అందించడమే

# ఆకాంక్ష జూనియర్ కళాశాల ధ్యేయం




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:**

విద్యార్థులకు మంచి వాతావరణంతో పాటు నానమైన విద్యాబోధన అందించడమే మా ధ్యేయం అని ఎస్ డి ఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల చైర్మన్ కొండారెడ్డి తెలిపారు. శనివారం నాడు నంద్యాల పట్టణ శివారులోని వెంకటేశ్వరపురం గ్రామం దగ్గర ఉన్న ఎస్ డి ఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల నందు అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ కొండారెడ్డి ఐఐటి సెలక్షన్స్ కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఆకాంక్ష జూనియర్ కళాశాల నుండి చదివిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటి ఎన్ఐటి మరియు ట్రిబుల్ ఐటీల్లో ఎంపిక కాబడిన విద్యార్థులు.. ఎస్ సుజనా ఐఐటి మద్రాస్ డేటా సైన్స్, ఓ సుస్మిత ఎన్ఐటి వరంగల్ సివిల్ ఇంజనీరింగ్, హెచ్ కాశీ విశ్వనాథ్ రెడ్డి సిల్చర్ అస్సాం మెకానిక్ ఇంజనీరింగ్, శరత్ ఐఐటి కాంచీపురం మెకానికల్ ఇంజనీరింగ్, కె చరణ్ నాయక్ ఐఐటి కొట్టాయం కేరళ, బాలాజీ ఐఐటి భోపాల్ సైబర్ ఫిజికల్ సిస్టం, ఎం యశ్వంత్ గతి శక్తి విశ్వవిద్యాలయం వడోదర మెకానికల్ ఇంజనీరింగ్, ఎస్ చంద్రహాసిని రెడ్డి మణిపాల్ యూనివర్సిటీ లకు ఎంపికైనారు ఈ సందర్భంగా ఎస్డిఆర్ ఆకాంక్ష విద్యాసంస్థల చైర్మన్ కొండారెడ్డి మాట్లాడుతూ.. మేనేజ్మెంట్ అందించిన ప్రోత్సాహం ఉత్తమమైన వాతావరణం వల్ల విద్యార్థులు దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు సాధించారన్నారు. మా కళాశాల నుండి విజయం సాధించిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటి ఎన్ఐటి ట్రిబుల్ ఐటీల్లో అడుగుపెడుతున్నారన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించాలని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. మా చైర్మన్ సహకారం మేనేజ్మెంట్ ప్రోత్సాహం వల్ల మేము ఈ విజయాలు సాధించామన్నారు. ఇకపై మా ఊరి పిల్లలు హైదరాబాద్ విజయవాడ లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదని నంద్యాల పట్టణంలో ఉన్న ఎస్ డి ఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాలలోనే ఉత్తమమైన ఫలితాలు వస్తున్నాయి కాబట్టి అందులోనే చదవమని చెబుతామని తెలిపారు.




# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

**వర్షాకాలంలో ఇల్ల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. -జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.**

**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల, ఆగస్టు 23:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పేర్కొన్నారు.
శనివారం సిరివెళ్ల మండలం, సిరివెళ్ల గ్రామపంచాయతీలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ పరిశుభ్రత పట్ల మరింత చైతన్యం కలిగి స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో




ఇళ్ల పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు, ఇతర కీటకాలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి శుక్రవారం "డ్రై డే"పాటించి నీటి ట్యాంకులు శుభ్రపరచుకొని ఎక్కడా నీరు నిల్వ లేకుండా పరిశుభ్రతను పాటించాలన్నారు. సచివాలయాలు, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య సిబ్బందితో పాటు ప్రజలందరూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.
అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై చెత్తను చెత్తబుట్టలో వేయండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి, వ్యర్థాలను వేరు చేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. మన ఊరు పరిశుభ్రత మనందరి బాధ్యత అనే ప్లే కార్డులు చేత పట్టుకొని సిరివెళ్ల గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ లలితా బాయ్, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి.

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 23:**
స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా



రెవెన్యూ అధికారి మాట్లాడుతూ స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో బ్యాలెట్ ఓటింగ్ బదులుగా ఈవీఎం ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదవడం జరిగిందని వాటికి బదులుగా బ్యాలెట్ పేపర్ ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. నంద్యాల నియోజకవర్గం పాండురంగాపురం గ్రామానికి ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు డిఆర్ఓను కోరారు. సమావేశంలో టిడిపి పార్టీ ప్రతినిధి ప్రసాద్ రెడ్డి, శివరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, సిపిఐ పార్టీ ప్రతినిధి పి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ త్వరితగతిన నమోదు చేయండి.

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 23:**వివిధ శాఖలకు పురోగతికి సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను త్వరితగతిన నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ




శాఖలకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, ఆర్టిజిఎస్ లెన్స్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా శాఖల పురోగతి కోసం కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను కేటాయించడం జరిగిందన్నారు. సదరు ఇండికేటర్స్ ఆధారంగా శాఖల పురోగతిపై ఉన్నతాధికారుల సమీక్ష నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సరైనా వివరాలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఆర్టిజిఎస్ లెన్స్ సైట్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలన్నారు. సమావేశంలో సిపిఓ వేణుగోపాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో

# అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలి.

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 23:**
స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వర్ణాంధ్ర సాధనకు ప్రజలందరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. జిల్లాస్థాయి నుంచి మండల, గ్రామ స్థాయి వరకు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన కలుగుతుందన్నారు. ఈ విషయంలో ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. రోజువారీ అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్ల స్థానంలో కాటన్ బ్యాగులు ఉపయోగించేలా



ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేదించాలన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. స్వచ్ఛ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించడం ద్వారా జిల్లా శుభ్రంగా ఉంటుందన్నారు. అదే విధంగా అధిక వర్షాల కారణంగా నీటి నిల్వలు ఉండడం వల్ల డయేరియా ప్రబలకుండా విస్తృత చర్యలు పాటిస్తూ ప్రతి శుక్రవారం రోజున డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.
అనంతరం కలెక్టరేట్ లో విస్తృతంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించి పిచ్చిమొక్కలు, చెత్త వ్యర్థాలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తొలగించారు. అదే



విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చట్టపరంగా రాసిన..
# వీలునామాకు విలువే లేదా..?

**వృద్ధాప్యంలో తోడు ఉండరు కానీ ఆస్థిలో వాటాలకు ఎరలు పెడతారు..!**

**నకిలీ దస్త్రాలతో దగా చేస్తున్న రా'బంధువులు**

**పాత్రికేయుల పాత్ర అమోఘం అంటున్న బాధితులు**

**దత్తతహక్కులు ఉన్నా భూమిని కాజేసేందుకు ఫ్యామిలీ ట్రీ అంటూ సరికొత్త డ్రామా..!**


**అనుభవంలోని భూమి దక్కకుండా మోకాలడ్డుతున్న పాత్రికేయుడు..!**

**న్యాయం చేసి తమ ప్రాణాలు కాపాడాలని వేడుకుంటున్న బాధితుడు..!**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:**
నంద్యాల జిల్లా కేంద్రం అయ్యాక భూమి విలువకు రెక్కలు వచ్చాయి. అయితే తదనుగుణంగా ప్రభుత్వ భూములే కాకుండా సామాన్యులు కష్టపడి సంపాదించిన ఆస్తుల పైన కన్నేశారు కొందరు అక్రమార్కులు. అక్రమార్జనే ధ్యేయంగా పత్రికలను, యూనియన్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తుండడం గమనార్హం. ఇటీవల జరిగిన ఘటనల్లో అధిక శాతం లేని సమస్యలను సృష్టిస్తూ తప్పుడు వార్తలను వండివార్చుతున్నారు. ఇవే కాకుండా ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ పంచన చేరి తమ భజన చేసి అధికారులను గుప్పెట్లో పెట్టుకుని అక్రమాలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. గతంలో తహసీల్దార్ పోస్టుకు సుమారుగా రెండు కోట్లు తీసుకున్నారని నంద్యాలకు చెందిన మంత్రిని అభాసుపాలు చేయడం అతనికే దక్కుతుంది. వారి ముఠాలోని కొందరిని మంత్రి వెంట పెట్టి ఆయన చుట్టే తిరుగుతూ ఆయనకే రాజకీయంగా గోతులు తవ్వడం వీరికి పరిపాటిగా మారింది. గడివేముల మండలం తిరుపాడు గ్రామానికి చెందిన ముర్తజావలి విషయంలో జరగడం శోచనీయం. మూర్తుజవాలి అక్కగారైన దర్గమ్మను నంద్యాల పట్టణం ములసాగరంకు చెందిన దూదేకుల రాజుసాహెబ్ కు ఇచ్చి వివాహం చేశారు. అయితే ఆ దంపతులకు పిల్లలు లేరు, వారి బాగోగులు మూర్తుజవాలి చూసుకున్నారు. అనారోగ్య సందర్భంలో లక్షలాది వారిరువురికి మూర్తుజవాలి ఖర్చు చేశారు. అంతకు ముందు వారి ఇరువురి పేరిట ఉన్న1.08 సెంట్లు భూమిని దర్గమ్మ తన భర్త మరణాంతరం తమ బాగోగులు చూసుకున్న తన తమ్ముడైన మూర్తుజవాలి పేరిట వీలునామా రాసిన విషయం విధితమే.. కానీ వారికి దక్కకుండా చేయాలన్న అక్కసుతో రోత రాతలతో అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ.. తప్పుడు సమాచారంతో ముర్తుజవలి బంధువులను రెచ్చగొట్టి ఆస్తిని కాజేసే పథకం పన్నినట్టు తెలుస్తుంది..! గతంలో దత్తత వెళ్లిన వ్యక్తికే సర్వాధికారాలు వస్తాయని తెలిసి మ్యుటేషన్ చేసిన రెవెన్యూ అధికారులను సైతం బెదిరించడం ఒకింత ఆసక్తి కరమైన అంశం. ఫ్యామిలీ ట్రీ కింద అందరూ వచ్చినా దత్తత, వీలునామా అంశాలను పరిగణనలోకి రాకుండా ఫేక్ ఆధారాలను సృష్టించాలని చూస్తున్న సదరు పాత్రికేయుని కక్కుర్తి మరోమారు బట్టబయలు అవుతుంది.

## మమ్మల్ని కాపాడండి మహాప్రభో ముర్తుజావలి



పాత్రికేయ ముసుగులో మా ఆస్తి విషయాల్లో తలదూర్చి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కనీసం మమ్మల్ని సంప్రదించకుండా మా పేర్లు, ఫోటోలు ప్రచురించి ఇబ్బందులకు గురిచేయడం సరికాదు. కేవలం స్వలాభం కోసం మా దగ్గర ఉన్న ఆధారాలను పరిశీలించకుండా ఇష్టానుసారంగా బంధుల మధ్య చిచ్చు పెట్టే వార్తలను ప్రచురించడం సరికాదు. రానున్న కాలంలో మాకు ఈ పొలం తగాదాల్లో అమ్మిన భూమిని కూడా అమ్మకుండా అడ్డుకోవడం తమ పాత్రికేయ వృత్తికే కళంకం తెస్తుంది. రానున్న రోజుల్లో మాకు ఏం జరిగినా వారే పూర్తి బాధ్యత వహించేల చూసి, వారి నుండి మమ్మల్ని కాపాడాలని అధికారులను వేడుకుంటున్నాం అని తెలిపారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడండి.!

**...రైతులకు అవసరమయ్యే యూరియా తెప్పించండీ.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్ట్ 23:**
నంద్యాల నియోజకవర్గంలో రైతులకు యూరియా కొరతలేకుండా చూసి,రైతులకు అవసరమయ్యే యూరియా తెప్పించాలని మార్క్ ఫెడ్ మేనేజర్ హరినాధ రెడ్డి నీ నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కోరారు. బొమ్మలసత్రం సమీపంలో ఉన్న మార్క్ ఫెడ్ కార్యాలయంలో మేనేజర్ హరినాధ రెడ్డి నీ నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో యూరియా సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని చెప్పామని అన్నారు. రైతులకు అవసరం అయ్యే యూరియా తెప్పించాలన్నారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా పడటం వల్ల రైతులు నెలరోజులు ముందునుంచే పొలాలు దుక్కి దున్నుతున్నారన్నారు. రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో వేస్తున్న పంటల ఆధారంగా ప్రభుత్వం యూరియా పంపిస్తుందని అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల సరైన సమయంలో యూరియా రాలేదన్నారు. రెండు,మూడు రోజుల్లో రైతులకు అవసరమయ్యే యూరియా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రధానంగా రైతులు వారికి అవసరం అయినంత మేరకే యూరియా ఉపయోగించాలని అన్నారు.

## శ్రీమద్రామాయణం భారతీయుల హృదయ స్పందన.

**డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.**



**ఆంధ్ర ప్రగతి గోనెగండ్ల ఆగస్టు 23:**
శ్రీమద్రామాయణం భారతీయ జీవన విధానంపై చెరగని ముద్రను వేసినదని, నేటికీ భారతీయ జీవన స్థితిగతులను ప్రభావితం చేస్తూనే ఉందని ఇది శ్రీమద్రామాయణం యొక్క గొప్పతనమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం, ఒంటెడుదిన్నె గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు మంగళవారం ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు శనివారం ఘనంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉపన్యసించారు. మూడు రోజులపాటు సి.తులశమ్మ, దమాం జగదీశ్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి చేసిన భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేశవరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఉపేంద్రారెడ్డి, స్థానిక భజన బృందాల సభ్యులు, సత్సంగం సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ స్థానిక భక్త సమాజం తీర్థ ప్రసాదాలు అందించారు.

## పేద రోగుల మేలుకోరే ముఖ్యమంత్రి చంద్రబాబు.

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 23:**
పేద రోగుల మేలుకోరే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులను పరిగణములోకి తీసుకొని వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేస్తూ పేద రోగులకు భరోసా కల్పిస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. నందికొట్కూరు నియోజకవర్గంపాత ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డికి రూ. 156652 లక్షలు, నెహ్రూనగర్ కు చెందిన యం. చిన్న లక్ష్మీదేవికి రూ. 75000, వేలు, నందికొట్కూరుకు చెందిన మొల్ల మైమున్నిసాకు రూ. 70000, వేలు, ఆళ్లగడ్డ నియోజకవర్గం కోటకందుకూరుకు చెందిన ఎన్. మహ్మద్ గౌస్ కు రూ. 67,461, వేలు, అదే అసెంబ్లీ ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామానికి చెందిన గాండ్ల నాగ శేషయ్యకు రూ. 1,62,736 లక్షలు, నంద్యాలకు చెందిన జి. విజయగౌరి భాయ్ కు రూ. 60400,వేలు, శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలం అబ్దుల్లాపురంకు చెందిన ఈ. సాయి క్రిస్టమ్మ కు రూ. 58000, లు, పాణ్యం నియోజక వర్గం గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన తెలుగు పెద్ద ఎల్ల నాగరాజుకు రూ. 50900 ల చెక్కులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. సీఎం సహాయ నిధిని మాకు వచ్చేలా కృషి చేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## వక్స్ బోర్డు ఆధ్వర్యంలో ఉమ్మీద్ పై అవగాహనా సదస్సు.

**పాల్గొన్న రాష్ట్ర వక్స్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మొహమ్మద్ అలీ.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:**
నంద్యాలలో వక్స్ బోర్డు ఆధ్వర్యంలో ఉమ్మీద్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వక్స్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మొహమ్మద్ అలీ పాల్గొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లా పరిధిలోని మస్జీదులు, దర్గాలు, ఆశూరా?నాలు, ఇతర వక్స్ సంస్థల వివరాలను 'ఉమ్మీద్ పోర్టల్' లో ఎంటర్ చేయడం ద్వారా పారదర్శకతను తీసుకురావడమే లక్ష్యంగా ఉమ్మీద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సిఇఓ మొహమ్మద్ అలీ మాట్లాడుతూ ఉమ్మీద్ పోర్టల్ లో వివరాలను ఎంటర్ చేసే విధానం, దాని ప్రయోజనాలపై ముతవల్లీలకు స్పష్టమైన సూచనలు చేశారు. సంస్థల ఆస్తుల వివరాలు, ఆక్రమణల వివరాలు



నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులోనూ రికార్డులు సక్రమంగా ఉండేలా ఎా ం ద ం ృ క త సాధ్యమవుతుందిని, వక్స్ బోర్డు కేవలం 7% ఆదాయం మాత్రమే వక్స్ నిధులుగా సేకరిస్తుందని, మిగిలిన 93% ఆదాయాన్ని వక్స్ డీడ్ల ప్రకారం పేదల సంక్షేమం, విద్యారంగం కోసం వినియోగించాలన్నారు. కానీ అనేక సంస్థలు ఈ నిబంధనను పాటించడం లేదన్నారు. మైనారిటీ మంత్రి మొహమ్మద్ ఫరూక్, వక్స్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఈ నిధులను పేదల సంక్షేమం, విద్యా అభివృద్ధి మరియు వక్స్ ఆస్తుల రక్షణకు వినియోగించే చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 300కి పైగా ముతవల్లీలు, నిర్వాహక కమిటీ సభ్యులు



పాల్గొన్నారు. జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి సయ్యదా సబీహా పర్వీన్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎక్కువ సంఖ్యలో వక్స్ సంస్థలు ఉన్నాయని, జిల్లా యంత్రాంగం, వక్స్ బోర్డు ప్రధాన కార్యాలయం సహకారంతో వక్స్ ఆస్తులను ఆక్రమణల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ షేక్ నసీర్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్లు షేక్ ఇమ్రాన్, సయ్యద్ సోహైల్, ముక్తార్, మురాద్ అన్సారీ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఖుద్దూస్ బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముతవల్లీలు ఈ అవగాహన కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వక్స్ బోర్డు సీఈఓ మొహమ్మద్ అలీ, మైనారిటీ సంక్షేమశాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్, చైర్మన్ అబ్దుల్ అజీజ్ కి ధన్యవాదాలు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ఏడు మందికి జరిమాన

**ఇద్దరికి వారం రోజులు జైలు శిక్ష**

**ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**



**ఆంధ్ర ప్రగతినంద్యాల క్రైం, ఆగస్టు 23,** రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా అందరూ పనిచేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో శనివారం నంద్యాల పట్టణ కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టుబడిన 09 మందిని విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి గౌరవ నంద్యాల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఇద్దరు వ్యక్తులకు వారం రోజులు జైలు శిక్ష వేయడంతో పాటు 07 మందికి 39,000/- జరిమాన విధించడం జరిగింది. నంద్యాల ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించారు. నంద్యాల పట్టణ కేంద్రంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## ఆశా వర్కర్స్ ను రెగ్యులర్ చేయాలి.

**కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. -సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం.**




**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 23:**
పేద ప్రజలకు గర్భవతులకు బాలింతలకు చిన్న పిల్లలకు సేవలందిస్తున్న ఆశ వర్కర్స్ ను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించి వారిని ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కొండపేటలోని సిఐటియు కార్యాలయంలో ఆశా వర్కర్ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో పలువురు ఆశా కార్యకర్తలు సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వారికి జిల్లా నాయకులు సిఐటియు కండువాలు వేసి ఆహ్వానిస్తూ వారి కష్టసుఖాలలో ఎల్లప్పుడూ సిఐటియు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మండల కోశాధికారి బి.నాగమద్దయ్య పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం ఏర్పడి 20 సంవత్సరాలు కావస్తుంది కానీ నేటికీ కనీస వేతనాలు ఆశ వర్కర్స్ కు అమలు చెయ్యడం లేదని గత ఏడు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్స్ కు వేతనాలు పెంచడం లేదని మహిళా అభివృద్ధి గురించి పదే పదే చెబుతున్న మోడీ సర్కార్ దేశవ్యాప్తంగా పని చేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని కనీస వేతనాలు అమలు చేయడం లేదని వారి శ్రమను దోచుకోవడానికి ఈ ప్రభుత్వాలు అలవాటు పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తలకు పని భారం తగ్గించాలని ఆశాలకు సంబంధం లేని పనులు చేయించకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రోజు రోజుకు ధరలు పెరుగుతున్నాయని పెరిగే ధరలకు అనుగుణంగా వేతనాలు మాత్రం పెంచడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశా కార్యకర్తలకు వర్తింప చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేసి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించి దేశమంతా ఒకే రకమైన పని పద్ధతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ నాయకురాలు వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ.. సిఐటియు చేసే రాజీలేని పోరాటాలకు ఆకర్షితులమై సిఐటియులో చేరుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, రాములమ్మ, రాధమ్మ,పుల్లమ్మ, లక్ష్మీదేవి, లక్ష్మీ, భారతి,కమలమ్మ, ప్రవల్లిక, రాధిక, కుళ్లాయమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 24 ఆగస్టు 2025

# జరిగింది ఒకటైతే..! ప్రచారం చేస్తున్నది మరొకటి...

**నవ్వుల పాలవుతున్న ఫారెస్ట్ సిబ్బంది. -శ్రీశైలం ఎమ్మెల్యే టార్గెట్ గా, మీడియా సాక్షిగా తప్పుడు ఆరోపణలు.**

**ఫిర్యాదులో లేని కుల దూషణ, వ్యక్తుల అపహరణ వంటి ఆరోపణలు.**

**వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యే బుడ్డా విషయంలో గుడ్డిగా పరిగెత్తుతున్న వైసిపి నాయకులు.**

**కోతికి కొబ్బరి చిప్ప దొరికితే ఏం చేస్తుందో తెలిసిన.. ప్రతిపక్ష నాయకులు అదే తీరును అవలంబించారు.**

**వాస్తవాలు తెలుసుకున్న ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 23:** ఈనెల 19వ తేదీన శ్రీశైల దేవస్థానం శిఖరం చెక్ పోస్ట్ సంఘటనలో ట్విస్ట్ లు నెలకొన్నాయి. ఫారెస్ట్ సిబ్బందిలో షెడ్యూల్ ట్రైబ్స్ కులానికి చెందిన అధికారి ఒకరు ఉన్నారని వారిని ఎమ్మెల్యే బుడ్డా కులం పేరుతో దూషించడంతో పాటు ఫారెస్ట్ సిబ్బందిని అపహరించినట్లు మీడియా సాక్షిగా ఫారెస్ట్ సిబ్బంది చేసిన ఆ ఆరోపణలు అన్ని అవాస్తవాలని కేసు నమోదుతో రుజువయ్యింది. శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 55/2025 కేసును పరిశీలించినట్లయితే వాస్తవాలు తెలుస్తాయి. ఘటన లో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఫారెస్ట్ సిబ్బంది డి. రామా నాయక్, జె. మోహన్ కుమార్, టీ.కే. గురవయ్య, ఎస్.కె. కరిముల్లా, లు ఎక్కడ కూడా తమపై ఎమ్మెల్యే అనుచరులు బల ప్రయోగం చేసి మమ్మల్ని కిడ్నాప్ చేశారని, కులం పేరుతో దూషించారని ఫిర్యాదులో పేర్కొనలేదు. కానీ ప్రతిపక్ష వైసిపి నాయకులు మాత్రం మాట్లాడుతూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఫారెస్ట్ సిబ్బందిని కిడ్నాప్ చేశారని, కులం పేరుతో దూషించారని ఎమ్మెల్యే పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదు చేయాలని దొరికిందే అవకాశంగా భజన చేస్తూ ప్రజల్లో చులకన అవుతున్నారు. ఈ విషయంలో నెం. 1 స్థానంలో ఫారెస్ట్ అధికారులు ఉండగా నెం. 2 స్థానంలో పలువురు వైసిపి నాయకులు ఉన్నారు. నవ్వుల పాలైన మొట్టమొదటి వ్యక్తిగా వైసిపి నాయకుడు మాజీ మంత్రి అంబటి రాంబాబు నిలిచారు. వీరు వారి సొంత యూట్యూబ్ ఛానల్ లో మాట్లాడుతూ శ్రీశైలంలోని ప్రభుత్వ వసతి గృహం గెస్ట్ హౌస్ లో శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి మద్యం సేవించి శిఖరం చెక్ పోస్ట్ చేరుకుని తాను అడవిగుండా దోర్నాల వైపు వెళ్లాలని చెక్ పోస్ట్ గేట్ తీయాలని ఫారెస్ట్ సిబ్బందితో గొడవపడి వారిని కులం పేరుతో దూషించినట్లు వారిని కిడ్నాప్ చేసి తిరిగి గెస్ట్ హౌస్ కు తీసుకు వెళ్లినట్లు మాట్లాడుతూ పిచ్చోడి చేతికి దొరికిన రాళ్లు విసిరినట్లు నాలుగు రాళ్లు విసిరి నవ్వుల పాలయ్యారు. అలాగే స్థానికంగా ఉండే మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ చట్టప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ తాను వాస్తవాలు తెలుసుకోకుండానే బుడ్డాపై నోరు పారేసుకోవడమే కాకుండా సాక్షి మీడియా సాక్షిగా అభాసు పాలయ్యాడు. అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిల భక్తుడై అధికారంలో ఉన్నా లేకున్నా ప్రతి సంవత్సరం ఎంతో భక్తితో నిష్టతో శివదీక్ష బూని ఎంతో పవిత్రంగా 41 రోజులు దీక్ష పూర్తి చేసి విరమణ చేసేటువంటి వ్యక్తి అయిన ఎమ్మెల్యే బుడ్డా టార్గెట్ గా దేవస్థానం గెస్ట్ హౌస్ లో మద్యం సేవించాడని ప్రజలను నమ్మించడంలో భాగంగా నిరాధార ఆరోపణలతో రెచ్చిపోయిన ప్రతి ఒక్కరికి చెంపపెట్టుల మారింది శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన ప్రథమ సమాచార నివేదిక (ఆధారంగా), ఆ యొక్క ఫిర్యాదులో మద్యం అన్న పదాలు ఎక్కడ కూడా నమోదు కాలేదు. కానీ ఒక తప్పుడు ఆరోపణ చేయడం ద్వారా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడంతో పాటు పరువుకు భంగం కలిగించేలా వైసీపీ నాయకుల చేష్టలు ఉడికిపోయాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తమ ఫారెస్టు సిబ్బందిని కిడ్నాప్ చేశారని మీడియా సాక్షిగా పేర్కొంటూ ఒక ఎమ్మెల్యే యొక్క గౌరవానికి భంగం కలిగించిన ఆ ఫారెస్ట్ అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవు. ఒక చెయ్యని నేరాన్ని చేసినట్లు, జరగని నేరాన్ని జరిగినట్లు చట్టాన్ని తప్పుదారి పట్టించే ఏ వ్యక్తి అయిన, ప్రభుత్వ అధికారి అయిన చట్ట పరిధిలో నేరస్థులవుతారు. ఆ విధమైన వ్యాఖ్యలు చేసిన వారు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. ప్రస్తుతం శిఖరం చెక్ పోస్ట్ ఘటన నేపథ్యంలో భాగంగా ప్రెస్ మీట్ పెట్టిన ఫారెస్ట్ సిబ్బందిపై మరియు ప్రతిపక్ష వైసిపి నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఆ దిశగా వెళ్తున్నట్లు ఇప్పటికే సమాచారం తెలుస్తుంది. ఏది ఏమైనా అటు అధికారులు ఇటు ప్రతిపక్ష నాయకులు టార్గెట్గా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఉన్నారని తెలుస్తుంది.

ఈ విషయంలో కూటమి ప్రభుత్వం ఎలా ముందుకు వెళుతుందో, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చట్టపరంగా ముందుకు వెళ్లనున్నారో వేచి చూడాలి.

# 36 వార్డు టీడీపీ నేత మారుతి ప్రసాద్ ఘరానా మోసగాడు,ఒక చీటర్.?

## నంద్యాల ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ డేరంగుల చంద్రశేఖర్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:**
నంద్యాల ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ డేరంగుల చంద్రశేఖర్ ఈరోజు మీడియా సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ.. నిన్నటి దినమున 36 వార్డు ఇంచార్జ్ అని చెప్పుకుంటూ తిరుగుతున్న మారుతి ప్రసాద్ 420 అని ఇప్పుడు కూడా చెప్పడానికి ఎటువంటి సందేహం లేదని ఇటువంటి చీటర్ను గౌరవంగా ఎలా పిలవాలో ప్రజలే చెప్పాలి నిన్న ప్రెస్ మీట్ లో చీటర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. నేను ఎదుగుతున్న నాయకుడని కక్షపూరితంగా నాపై ఆరోపణలు చేస్తున్నారని కాకమ్మ కథలు చెబుతూ మీడియాకు వివరించడం జరిగింది, అసలు నిన్న జరిగిన ప్రెస్ మీట్ లో నిజానిజాలు మాట్లాడుకుంటే నిన్న మాట్లాడిన అతను వాస్తవానికి ల్యాండ్ ఓనర్ కొడుకే అని తండ్రి కాశయ్య ఆస్తి తనకువచ్చిందనితెలియజేస్తున్నాను అసలు ఆస్తి విషయంలో జరిగిన దారుణం ఏమిటంటే 2012 లో తండ్రి కాశయ్య మరణిస్తే అతని ఆస్తిని 2017 లో మారుతి ప్రసాద్ చనిపోయిన కాశయ్య ఆధార్ కార్డులో ఫోటో మార్చి ఆస్తిని అక్రమంగా తన పేరు మీద దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకుని బాధితుడు ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన రైతు సుబ్బారెడ్డికి అమ్మడం జరిగింది అప్పుడు కాశయ్య కొడుకు జరిగిన దారుణం తెలుసుకొని పోలీస్ స్టేషన్కు వెళ్లి కేసు పెట్టడం వలన చీటర్ మారుతి ప్రసాద్ పై పోలీసులు కేసు నమోదు చేసి సబ్ జైలుకు పంపడం జరిగింది. స్థలం కాశయ్య కొడుకు న్యాయంగా వారసత్వంగా వచ్చింది దొంగ రిజిస్ట్రేషన్ చేసి ఆ స్థలంని రైతు సుబ్బారెడ్డి కి అమ్మడం వలన లక్షల్లో చీటర్ మారుతి ప్రసాద్కు డబ్బులు వచ్చాయి మారుతి ప్రసాద్ మాటలు నమ్మి లక్షలు డబ్బులు పెట్టి ఫ్లాట్ ను కొన్న యజమాని



రైతు సుబ్బారెడ్డి అది దొంగ రిజిస్ట్రేషన్ చేయించాడని విషయం తెలుసుకున్న బాధితుడు సుబ్బారెడ్డి లబోదిబో అంటూ రాజకీయ నాయకుల దగ్గరికి పోలీస్ స్టేషన్లో దగ్గరికి వెళ్లి న్యాయం చేయండి అని అడిగితే మారుతి ప్రసాద్ పెద్దమనిషి అని కూడా చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డాడు ఈరోజు ఆ బాధితులు మీడియా ముందుకు నా ద్వారా వచ్చారు. వారి మాటల్లోనే మీరు ఈ మారుతి ప్రసాద్ చేసిన ఘరానా మోసం వారి మాటల్లోనే వినండి బాధితులు మీడియాతో మాట్లాడుతూ బండి ఆత్మకూరు మండలం ఎర్రగుంట్ల గ్రామం కి చెందిన సుబ్బారెడ్డి అనే నేను టిడిపి నాయకుడు అని చెప్పుకొని తిరుగుతున్న మారుతి ప్రసాద్ 6 సెంట్లు స్థలం అమ్మి నా దగ్గర చెప్పి 5 లక్షల రూపాయలు మారుతి ప్రసాద్ మాటలు నమ్మి ఫ్లాట్ ను కొన్నాను కొన్న తర్వాత ఆ ఫ్లాట్ ఇతనిది కాదు వేరే వాళ్ళదని తెలిసింది ఇతను ఆ ఫ్లాటు దొంగ పేపర్లు సృష్టించి నాకు ఆ ఫ్లాట్ ను దొంగ రిజిస్టర్ చేయించి ఇచ్చాడు రెండు సంవత్సరాలు తర్వాత ఆ ఫ్లాట్ అసలైన ఓనర్లు రావడంతో ఇతను నాకు డబ్బులు వెనక్కి ఇస్తానని నమ్మబలికి 6 సంవత్సరాల నుండి నాకు డబ్బులు ఇయ్యకుండా నాకు డబ్బులు ఇవ్వమని నేను అడుగుతుంటే నువ్వేం చేసుకుంటావో చేసుకోపో నా వెనక రాజకీయం ఉంది. ఇప్పుడు మా పార్టీ అధికారంలో ఉంది అని చెప్తూ నాపై బెదిరింపులకు పాల్పడుతూ నిన్ను చంపుతా కొడతా అంటూ భయపెడుతున్నాడునాకు నాకు ఆ ఫ్లాటే కాక మరో రెండు ఫ్లాట్ల లో దాదాపు 10 లక్షల రూపాయలు ఈ మోసగాడు మారుతి ప్రసాద్ వల్ల నేను అనారోగ్యం పాలయ్యాను. దయచేసి ఎవరు కూడా ఈ మారుతి ప్రసాద్ ను నమ్మవద్దని మీడియా ముఖంగా తెలియజేస్తున్నాను. అలాగే మన నంద్యాల ఎమ్మెల్యే మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నాకు న్యాయం చేస్తారని నేను ఆశిస్తున్నాను. ఇలాంటి చీటర్లను అక్రమార్కులను లను పార్టీకి ఎంత దూరంగా ఉంటే అంత బాగుంటుందని తెలుగుదేశం నాయకులకుతెలియపరుస్తున్నాను మరో బాధితుడు పోలూరు గ్రామానికి చెందిన మద్దిలేటి మీడియాతో మాట్లాడుతూ బయట ఒక స్నేహితుడి ద్వారా నాకు పరిచయం అయిన ఈ చీటర్ మారుతి ప్రసాద్ నా దగ్గర 70,000 వేలరూపాయలు అప్పుగా తీసుకొని ఇవ్వకపోగా పాలిటెక్నిక్ కాలేజ్, ఎస్ ఆర్ బి సి కాలనీలో నాకు ఫ్లాట్లు ఉన్నాయని చెప్పి అవి అమ్మిన తర్వాత మీ డబ్బులు నీకు ఇస్తానని నమ్మ బలికాడు, కానీ 2018 నుండి నాకు డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతూ అలాగేమంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్లు చెప్పుకుంటూ బయట బెదిరింపులకు పాల్పడుతున్న చీటర్ మారుతి ప్రసాద్ లాంటి వాళ్లను పార్టీ నుంచి సస్పెండ్ చేసి ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

# అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

## అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:**
:సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాలను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు- చేయాలని సిఎస్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. నేడు మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికారం లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయయుడు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసింది.

# ఉపాధ్యాయులుగా ఎన్నికైన దంపతులు.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 23:**
మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన పగడాల శ్రీనివాసులు, లక్ష్మీ కళా దంపతులు ఉపాధ్యాయులుగా ఎన్నికైనారు. పగడాల శ్రీనివాసులు అల్లినగరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తునే గాజులపల్లెలో ఇన్చార్జిగా పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో డీఎస్సీ పరీక్షలు రాశారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఇద్దరు దంపతులు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్లుగా ఎంపికైనారు. వీరి ఎంపిక పట్ల తల్లిదండ్రులు, నాయకులు, గ్రామస్తులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించిన అటవీశాఖ.




**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 23:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛంద కార్యక్రమాన్ని మహానందిలో ఎఫ్ఆర్ఓ నా జిడ్డ ఆదేశాల మేరకు చేపట్టినట్లు డిఆర్ఓ హైమావతి పేర్కొన్నారు. ఇందులో భాగంగా క్షేత్రంలోని పర్యావరణ కేంద్ర ఆవరణ చుట్టుపక్కల ప్రాంతాల్లో స్థానికులతో కలిసి అక్కడ పేరుకుపోయిన చెత్తాచెదరని తొలగించారు. ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్లాస్టిక్ నిషేధిత సామాగ్రి వాడవద్దని సూచించారు. దీని వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా కానీ, ఇంటి పక్కల చుట్టూ ప్రాంతంలో కానీ నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని అలా నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు గుడ్లు పెట్టి దోమల వ్యాప్తి అభివృద్ధి చెంది అవకాశం ఉందని దానివల్ల పలు రకాల రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. అలాంటి ప్రదేశాల్లో దోమలు గుడ్లు పెట్టి అవి అభివృద్ధి చెందకుండా నిరోధించేందుకు గాను మురికి కాలువలు, నీటి గుంటలు వద్దా వేస్ట్ ఆయిల్ ను వెదజల్లాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాల వల్ల వన్యప్రాణులతో పాటు మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. స్థానికులతో కలిసి అటవీ శాఖ సిబ్బంది పర్యావరణ కేంద్ర చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను సేకరించి డంపు యార్డులకు తరలించారు. ఈ కార్యక్రమంలో , ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణ, ఫారెస్టు బీట్ ఆఫీసర్లు బి శ్రీనివాసులు ,ప్రతాప్, బలరాముడు, శంకరి భాయ్ ఇతర ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే ప్రజల ఆరోగ్యం.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం. - మాజీ జెడ్పిటిసి యామ గురప్ప.








**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు 23:**
మండల కేంద్రంలోని స్థానిక రుద్రవరం సెంటర్ నందు స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛంద కార్యక్రమా లకు జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సిరివెళ్ల గ్రామ పంచాయతీ సెక్రటరీ అశ్విని కుమార్ , సర్పంచ్ లక్కాకుల సాలమ్మ ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల అన్నారు. పరిసరాల పరిశుభ్రతోనేప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటార న్నారు. అనంతరం పారిశుధ్యం పై జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి డి.పి.ఓ. లలితా బాయ్ డి. ఎల్.పి.ఓ రాంబాబు,మండల అధికారులు ఇంచార్జిఎంపీడీవో శ్రీనివాసరావు , ఎమ్మార్వో విజయశ్రీ, సచివాలయ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి.

## ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 23:**



మహానంది మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాలు ప్రతిష్టించి, ఉత్సవాలు నిర్వహించే కమిటీలు తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది పోలీస్స్టేషన్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..వినాయక ఉత్సవ కమిటీ వారు సింగిల్ విండో సిస్టం ద్వారా వెబ్సైట్లోకి వెళ్లి తమ మొబైల్ నంబరుతో ఓటిపి ద్వారా లాగిన్ అయి అప్లికేషన్ సబ్మిట్ చేయాలన్నారు. పోలీసులు వెరిఫై చేసిన తరువాత క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేసి మండపం వద్ద అతికించాలని తెలిపారు. కనీసం ఐదు మంది సభ్యులతో కమిటీ ఏర్పడి, వారి గుర్తింపు కార్డులు నకలులు పోలీసులకు చూపించి అనుమతి పొందాలన్నారు. ఫైర్, విద్యుత్ శాఖల అనుమతులు తీసుకోవాలని మండపాలలో ఇసుక, నీటి బిందెలు సిద్ధంగా ఉంచాలన్నారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం రోజుల సంఖ్య, నిమజ్జనం తేది, సమయం,మార్గం వివరాలు తప్పనిసరి తెలియజేయాలన్నారువినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా, నిర్వహించుకోవాలని సూచించారు. రోడ్డుకు అంతరాయం లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసు కోవాలన్నారు. శబ్ద కాలుష్యం ఉపయోగించకూడదని ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే, లౌడ్ స్పీకర్లను వినియోగించుకోవాలన్నారు. రాత్రి వేళ మండపాల వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలన్నారు. నిమజ్జనానికి సంబంధించిన రూటు మ్యాప్‌ను ముందే తెలియజేయాలన్నారు. ఊరేగింపుల్లో డీజే శబ్దాలు, అస్లీల డాన్సులు నిరోధించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించకూడదన్నారు. పోలీస్ శాఖ సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పండుగ రోజు నుండి నిమజ్జనం వరకు మండపం వద్ద ఎటువంటి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రారంభం నుండి నిమజ్జనం సమయం వరకు,ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ సూచనలు తప్పకుండా పాటించాలని ఆయన కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నంద్యాల జిల్లాకు కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి అనుబంధం మరవలేనిది.

## ఉమ్మడి కర్నూలు జిల్లాల ఉద్యమాల మార్గదర్శి. కామ్రేడ్ సురవరం.సుధాకర్ రెడ్డి గారి స్ఫూర్తి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:** నిస్వార్థపరుడు జీవిత కాలం పేద బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం నిర్వహించి కార్మిక కర్షకుల రైతాంగ హక్కుల కోసం ఎర్రజెండ అజెండాగా ఎన్నుకుని ఎర్రజెండాతో మరణం పొందిన సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్గొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా ఫక్రుద్దీన్.కొనియాడారు..

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏఐఎస్ఎఫ్ ఉద్యమంతో నాంది పలుకుతూ సిపిఐ ప్రజాసంఘాలను బలోపేతం చేసేందుకు ఎనలేని కృషి చేసిన నాయకుడని 1994లో డోను నియోజక వర్గంలో కరుడుగట్టిన ముఠా కక్షలకు బలవుతున్న ప్రజానీకానికి నేనున్నానంటూ అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి కి పోటీగా డోన్ నియోజవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసి నప్పుడు 30000 ఓట్లు సాధించుకున్న ప్రజా నాయకుడని తన విద్యాభ్యాసం కర్నూల్ నగరంలో ప్రారంభించి స్ఫూర్తితో తన ఇద్దరి కుమారులను నంద్యాల పట్టణంలోని పుల్లాజీరావు స్కూల్ నందు విద్యాబాసం కోసం స్కూల్లో చేర్పించడం అనుబంధం మరువ లేదని కొనియాడారు.భారతదేశంలోని లక్షలాది మంది శ్రమజీవుల గొంతుకగా, దోపిడీ లేని సోషలిస్టు సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజల పోరాటాలలో రాటుదేలిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి (జననం 25 మార్చి 1942) 2012-2019 సారథ్యంలో భారత కమ్యూనిస్ట్ పార్టీని శక్తివంతం కోసం కృషి చేసిన ప్రధాన కార్యదర్శిగా సంస్థాగత దృఢత్వాన్ని విస్తృత-ఆధారిత సంకీర్ణాలతో కలిపి, భారతదేశ వామపక్షాలకు నమ్మకమైన ప్రజా స్వరాన్ని అందించారు.



### విప్లవ స్ఫూర్తి యొక్క నిప్పురవ్వలు

కర్నూలులో ఎనిమిదో తరగతి విద్యార్థిగా కూడా, యువ సుధాకర్ బ్లాక్‌బోర్డ్‌లు మరియు సుద్ద కోసం సమ్మెలో సహవిద్యార్థులకు నాయకత్వం వహించారని - సామూహిక చర్యకు అతని మొదటి ప్రారంభం. సమీకరణ పట్ల ఆ తొలి ప్రవృత్తి కర్నూల్ నగరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ లా కాలేజీలో మాత్రమే తీవ్రమైంది, అక్కడ అతను విద్యార్థి సంఘం జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారని మరియు క్యాంపస్‌ను ఎర్ర కోటగా మార్చారని.విద్యార్థులు మరియు యువతకు నాయకత్వం వహిస్తూ1966లో మరియు మళ్ళీ 1969లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు మరియు సామాజిక సంక్షేమ చర్యల కోసం 62 రోజుల సమ్మెలను నిర్వహించి దేశవ్యాప్తంగా పర్యటించి వాటిని సాధించడంలో విజయం సాధించారని పోరాటాలలో భాగంగా ఆయన లక్నో మరియు కలకత్తా కేంద్ర జైళ్లలో సహా అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారని1972 నాటికి ఆయన అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్షుడిగా మరియు 61వ రాజ్యాంగ సవరణ ద్వారా 18 సంవత్సరాల వయస్సులో - 21 సంవత్సరాల నుండి తగ్గింది - భారతీయ యువతకు ఓటు హక్కును పొందడంలో సహాయపడే ప్రచారానికి ముందున్నారని అన్నారు.

### పార్లమెంటేరియన్

నల్గొండ నుండి లోక్‌సభకు రెండుసార్లు ఎన్నికయ్యారని(1998 %ు% 2004), ఆయన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ లేబర్‌కు ఛైర్మన్ అయ్యారని అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత మరియు ప్రైవేట్-పాఠశాల ఉపాధ్యాయులకు గ్రాట్యుటీపై ఆయన చేసిన విప్లవాత్మక సిఫార్సులు కీలక బిల్లుల ఆమోదానికి దారితీశాయని నల్గొండలో ఫ్లోరైడ్ కాలుష్యం, రైతుల ఆత్మహత్యలు, నల్లధనం మరియు 2జి స్కామ్‌పై ఆయన జోక్యం ఆయనను సభలో నైతిక దిక్సూచిగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ధరల ఆందోళనతో సహా భారీ ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించారు, ఈ ఆందోళనలో ఆయన పోలీసు కాల్పుల్లో లక్ష్యంగా చేసుకున్నారు, కానీ బుల్లెట్లు ఆయన తలపై నుంచి దూసుకుపోతుండగా బుల్లెట్లు ఆయన తలపైకి దూసుకెళ్లాయని ఈ ఆందోళన భారత రాష్ట్రంపై ప్రపంచ బ్యాంకు తారుమారు నియంత్రణను ఆచరణాత్మకంగా ముగించిందని ఈ సాహసోపేత ఉద్యమంలో ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి (1997-2005), సీపీఐ గా పనిచేశారు. 2008 నుండి డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఆయన తరగతి మరియు కుల పోరాటాలను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా యువతలో, ముఖ్యంగా విశ్వవిద్యాలయాలలో విద్యార్థి ఉద్యమాలలో వామపక్ష స్థావరాన్ని విస్తరించడంపై దృష్టి పెట్టారు. సీపీఐ నాయకత్వం

మార్చి 2012లో 21వ పార్టీ కాంగ్రెస్‌లో ఎన్నికైన ప్రధాన కార్యదర్శి, పెరుగుతున్న మత రాజకీయాలకు వ్యతిరేకంగా లౌకిక ఉద్యమాలను బలోపేతం చేస్తూ, క్యాడర్ విద్య, సామూహిక సంస్థ విస్తరణ మరియు ఐక్య-వామపక్ష వీధి పోరాటాలను ఆయన నొక్కి చెప్పారని. ఆయన పర్యవేక్షణలో పార్టీ సభ్యత్వం మరియు మహిళా-యువత విభాగాలు 1990ల నుండి అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేశాయని తెలిపారు. భారతదేశ త్రివర్ణ పతాకాన్ని - మరియు ఎర్ర జెండాను - 40 కి పైగా దేశాలకు తీసుకెళ్లి, రష్యా నుండి మంగోలియా వరకు విద్యార్థి కాంగ్రెస్‌లతో ప్రారంభించి, అమెరికా %ు% ఇటలీ నుండి వియత్నాం %ు% జపాన్ వరకు ప్రపంచవ్యాప్తంగా సోదర పార్టీలలో పాల్గొనడం ద్వారా ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగించారని ఈ మార్పిడులు సీపీఐ యొక్క అంతర్జాతీయ సహకారాన్ని మెరుగు పరుస్తూస్వదేశంలో దాని వ్యూహాన్ని పదును పెట్టడం జరిగిందని కలం మరియు పోడియం

తెలుగు, హిందీ మరియు ఆంగ్ల భాషలలో అయస్కాంత వక్త అయిన ఆయన విస్తృతంగా - వ్యాసాలు, కరపత్రాలు, వ్యాసాలు మరియు సామాన్య పాఠకులకు మరియు ప్రచారకర్తలకు సమకాలీన మార్క్సిజాన్ని డీకోడ్ చేసే పుస్తకాలు. ఆయన ప్రసంగాలు స్పష్టత, సానుభూతి మరియు సైద్ధాంతిక విశ్వాసంలో మాస్టర్‌క్లాస్‌లుగా మిగిలి ఇది ఒక తరం నిర్వాహకులకు స్ఫూర్తినిస్తుందని కొనియాడారు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం పట్ల తీవ్ర దుఃఖంతో సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఆంధ్రకేశరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయం.

## డోన్ ఎమ్మార్వో ఎన్. రవికుమార్. -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 23:** ఆగష్టు 23 న స్వాతంత్ర్య సమరయోధులు ఆంధ్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా

డోన్ పట్టణంలో డోన్ ఎమ్మార్వో ఆఫీస్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో డోన్ ఎమ్మార్వో ఎన్. రవికుమార్ అధ్యక్షతన శ్రీ ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించి వారిని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో జి వి. నారాయణమ్మ ,డిప్యూటీ తాసిల్దార్ సునీల్ రాజా, వీఆర్వో శ్యాంసుందర్, మోహన్ రావు, భాస్కర్ నాయుడు,లాలప్ప, కృష్ణమూర్తి, పెద్దక్క, అటెండర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డోన్ ఎమ్మార్వో ఎన్. రవికుమార్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..

మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగష్టు 23 న ప్రకాశం జిల్లాలో జన్మించాడు.



ఈయన సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు మరియు ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. ఆయన పేద కుటుంబంలో జన్మించినప్పటికీ కృషి, పట్టుదలతో న్యాయవాదిగా ఎదిగి మద్రాస్, ఢిల్లీలలో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మద్రాసులో సైమన్ కమిషన్‌కు ఎదురు తిరిగి బ్రిటీష్‌వారి తుపాకులకు ఎదురు నిలిచి గుండె చూపి తనను కాల్చమని ధైర్యంగా నిలిచిన వ్యక్తి ప్రకాశం పంతులు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి బిరుదు పొందిన వ్యక్తిగా ఆయన్ను కొనియాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో టంగుటూరు ప్రకాశం పంతులు పాత్ర కీలకమైంది. 1916 నుంచి ప్రతి ఉద్యమంలో పాలుపంచుకున్నారు.మద్రాసు నుంచి విడిపోయిన తరువాత ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు పని చేశారు.పరిపాలనాపరంగా ఎన్నో నూతన సంస్కరణలు తీసుకొచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రకాశం బ్యారేజి నిర్మాణంతో పాటు వ్యవసాయ రంగంలో, అలాగే సూక్ష్మ సేద్యంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యాగ్రహ ఉద్యమంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఈయన 20-5-1957 న స్వర్గస్తులైనారు.ఈయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని డోన్ ఎమ్మార్వో ఎన్. రవికుమార్, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి సూచించారు.స్వాతంత్ర్య ఉద్యమంలో వారి పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం మన అందరి పై ఉందన్నారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

## ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు




ముంబై, **ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:** మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్‌ప్లాజాలలో టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల కొనగోలును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పెరుగుతన్న కాలుష్యం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం కాలుష్యం తగ్గించే దిశగా చర్యలు మొదలుపెట్టింది. ఈ మేరకు ఎలాక్ట్రిక్ వాహనాలకు టోల్ మినాహాయింపు ప్రకటించింది. ఎలాక్ట్రిక్ కార్లు, బైకులకు టోల్ ఫ్రీ చేస్తూ..నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రజలు ఎలాక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతారని ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. దీనితో పాటు- రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న ఎలాక్ట్రిక్ వాహనాల కంపెనీలు ఏర్పాడుతాయని భావిస్తుంది. గతంలో ఢిల్లీలో వాహన కాలుష్యంతో ఏర్పడిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోనూ వాహన కాలుష్యాన్ని తగ్గించే లక్షయంతో ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం టోల్ ట్యాక్స్‌లను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది.

----------

# ప్రధాని మోడీపై తేజస్వీ అభ్యంతరకర పోస్ట్

## మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు



న్యూఢిల్లీ, **ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:**
బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు- సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు- తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు- బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చుకి చిక్కిన మంత్రి నారాయణ అల్లుడు

**మంత్రి నారాయణ అల్లుడు పునీత్‌ను లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు**

**పునీత్ పేరుతో ఆయన కంపెనీ అకౌంటెంట్‌కు నకిలీ మెసేజ్**

**అత్యవసరంగా రూ. 1.40 కోట్లు కావాలని సందేశం**

**డబ్బు బదిలీ చేశాక మోసపోయినట్లు గుర్తించిన అకౌంటెంట్**

**ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**ఆగస్టు 24ఆంధ్ర ప్రగతి:**
ఏపీ మంత్రి నారాయణ అల్లుడు పునీత్ కంపెనీని లక్ష్యంగా చేసుకుని, ఏకంగా రూ. 1.40 కోట్లు కాజేసిన కేటుగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు.



ఉత్తరప్రదేశ్‌లో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే, మంత్రి నారాయణ అల్లుడు పునీత్ పేరుతో ఆయన కంపెనీ అకౌంటెంట్‌కు సైబర్ నేరగాళ్లు ఓ సందేశం పంపారు. అత్యవసరంగా డబ్బు అవసరమని, వెంటనే తాను చెప్పిన బ్యాంకు ఖాతాకు రూ. 1.40 కోట్లు బదిలీ చేయాలని ఆ మెసేజ్‌లో సూచించారు.ఆ సందేశం నిజంగా పునీత్ నుంచే వచ్చిందని భావించిన అకౌంటెంట్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వారు చెప్పిన ఖాతాకు డబ్బును బదిలీ చేశారు. అయితే, కొద్దిసేపటి తర్వాత తాను మోసపోయినట్లు గ్రహించిన అకౌంటెంట్, వెంటనే పోలీసులను ఆశ్రయించారు.

అకౌంటెంట్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో నిందితుల జాడను కనిపెట్టారు. ఈ మోసానికి పాల్పడింది ఉత్తరప్రదేశ్‌కు చెందిన సంజీవ్, అరవింద్ అనే ఇద్దరు వ్యక్తులుగా గుర్తించి, వారిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.

# గిల్ రాకతో ఇది మరింత బలపడిన భారత్



టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు.శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో %ఖూా% 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.

# కొత్త ఫార్మాట్‌లో ప్రొ కబడ్డీ

## గోల్డెన్ రైడ్ ద్వారా తేలనున్న ఫలితం



ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఆగస్ట్ 29న విశాఖపట్నం వేదికగా కబడ్డీ కూత మొదలవ్వనుంది. అయితే ఈసారి ప్రొ కబడ్డీ సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేక్షకులను మరింత అలరించేలా లీగ్ ఫార్మాట్‌లో నిర్వాహకులు మార్పులు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు, మార్చిన నిబంధనలను ప్రొకబడ్డీ శుక్రవారం వెల్లడించింది. కొత్త రూల్స్ ప్రకారం.. ఇక నుంచి ప్రొకబడ్డీ లీగ్‌లో టై అనే మాటే వినబడదు. క్రికెట్‌లో సూపర్ ఓవర్ తరహాలో కబడ్డీలో గోల్డెన్ రైడ్ ద్వారా ఫలితం రాబట్టనున్నారు. గతంలోనూ ఈ రూల్‌ను ప్లే ఆఫ్స్ అమలు చేశారు. కానీ ఈ సారి లీగ్ దశ నుంచే గోల్డెన్ రైడ్ ద్వారా ఫలితం తేల్చనున్నారు. మ్యాచ్ టై అయితే గోల్డెన్ రైడ్ రూల్ అమల్లోకి వస్తుంది. ఫలితం తేల్చేందుకు ప్రతీ జట్టుకు ఐదు రైడ్ అవకాశాలను ఇస్తారు. అత్యధిక పాయింట్స్ సాధించిన జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఐదు రైడ్స్ ముగిసినా స్కోర్లు సమమైతే మళ్లీ గోల్డెన్ రైడ్ రూల్ అమలు చేస్తారు. ఇందులో ఇరు జట్లకు చెరో రైడ్ ఇస్తారు. ఏ జట్టు అయితే ముందు పాయింట్ సాధిస్తుందో ఆ జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఒక జట్టు మొదటి రైడ్‌లో పాయింట్ సాధిస్తే, ఆ జట్టే విజేత అవుతుంది. రెండో జట్టుకు రైడ్ అవకాశం ఇవ్వరు. మొదటి రైడ్‌లో పాయింట్లు రాని పక్షంలోనే.. రెండో జట్టుకు రైడ్ అవకాశం వస్తుంది. ఈ రైడ్స్‌లో కూడా ఫలితం తేలకపోతే, విజేతను టాస్ ద్వారా నిర్ణయిస్తారు. మ్యాచ్‌లో గెలిచిన జట్టుకు రెండు పాయింట్స్ లభిస్తాయి. ఈ సారి ప్లే ఆఫ్స్ సమరం భిన్నంగా ఉండనుంది. గతంలో నాలుగు జట్లు మాత్రమే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించేవి. కానీ ఈసారి 8 జట్లు ప్లే ఆఫ్స్ చేరనున్నాయి. మొత్తం 12 జట్లతో లీగ్ దశ ముగిసిన తర్వాత టాప్-8లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్ చేరుతాయి. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫయర్-1 ఆడుతాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడిన జట్టుకు క్వాలిఫయర్-2 రూపంలో మరో అవకాశం లభిస్తోంది. ఐదు, 8వ స్థానం సాధించిన జట్ల మధ్య, 6వ, 7వ స్థానంలో నిలిచి నిలిచిన జట్ల మధ్య ప్లే ఇన్ మ్యాచ్‌లు ఆడిస్తారు. ఈ రెండు మ్యాచ్‌ల్లో విజేతలు ఎలిమినేటర్-1 ఆడుతాయి. ఎలిమినేటర్ 1 విజేత ఎలిమినేటర్-2 అర్హత సాధిస్తాయి. 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లు మినీ క్వాలిఫయర్‌లో ఆడుతాయి. విజేత ఎలిమినేటర్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు ఎలిమినేటర్ -2 ఆడుతుంది. ఎలిమినేటర్-2 విజేత ఎలిమినేటర్ 3కి వస్తుంది. ఎలిమినేటర్ 3 విజేత క్వాలిఫయర్-2 ఆడుతుంది. క్వాలిఫయర్-2 విజేత ఫైనల్‌కు చేరుతుంది. విశాఖ పట్నం, జైపూర్, చెన్నై, ఢిల్లీ వేదికగా నాలుగు దశల్లో ఈ టోర్నీ జరగనుంది. లీగ్ దశలో మొత్తం 108 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రతీ మ్యాచ్ 18 మ్యాచ్‌లు ఆడుతుంది. ఈ సారి మొత్తం 12 జట్లు తలపడుతున్నాయి. హరియాణ స్టీలర్స్, దబంగ్ ఢిల్లీ, యూపీ యోధాస్, పట్నా పైరేట్స్, యు ముంబ, జైపూర్ పింక్ పాంథర్స్, తెలుగు టైటాన్స్, పుణెరి పల్టాన్, తమిళ్ తలైవాస్, బెంగాల్ వారియర్జ్, గుజరాత్ జెయింట్స్, బెంగళూరు బుల్స్.



# భారత సపోర్ట్ స్టాఫ్‌పై వేటు

## ● మసాజ్ థెరపిస్ట్ రాజీవ్ కుమార్ తొలగింపు

ఆసియా కప్ 2025 టోర్నీకి ముందు భారత సపోర్ట్ స్టాఫ్‌పై వేటు పడింది. గత 15 ఏళ్లుగా జట్టుకు సేవలు అందిస్తున్న మసాజ్ థెరపిస్ట్ రాజీవ్ కుమార్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) తప్పించింది. ఈ నిర్ణయం వెనుక గౌతం గంభీర్ ఉన్నాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ సారథ్యంలోనూ రాజీవ్ కుమార్ తన సేవలను జట్టుకు అందించాడు. అయితే ఈ నిర్ణయంపై బీసీసీఐ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. 'రాజీవ్‌కుమార్ కాంట్రాక్ట్‌ను పొడగించకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టీమ్‌మేనేజ్‌మెంట్ రికమెండ్ చేసిన ఓ మసాజర్‌ను బోర్డు నియమించింది.'అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. జట్టుతో పాటు ఎక్కువ కాలం పాటు కొనసాగిన సహాయక సిబ్బందితో ఆశించిన ఫలితాలు రావని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు గంభీర్ తనకు నచ్చిన మసాజర్‌ను జట్టులోకి తీసుకురావడానికి రాజీవ్‌ను తప్పించాడనే వాదన వినిపిస్తోంది. రాజీవ్‌కుమార్‌కు జట్టుతో మంచి అనుబంధం ఉంది. పేసర్లకు చాలా మద్దతుగా నిలిచాడని చెబుతారు. ఆటగాళ్లతో స్నేహపూర్వకంగా ఉంటాడని.. గతంలో షమీ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది.గతంలో అరుణ్ కనడే అనే మసాజ్ థెరపిస్ట్‌ను కూడా బీసీసీఐ పక్కన పెట్టింది. ఇక ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ను కూడా వెళ్లిపోవాలని సూచించినా మళ్లీ యూటర్న్ తీసుకొని అతనికి మరోసారి అవకాశం కల్పించారు.ప్రస్తుత భారత కోచింగ్, సపోర్ట్ స్టాఫ్ గౌతం గంభీర్(హెడ్ కోచ్), రియాన్ టెన్ డస్కటే(అసిస్టెంట్ కోచ్), సితాన్షు కోటక్(బ్యాటింగ్ కోచ్), మోర్నీ మోర్కెల్(బౌలింగ్ కోచ్), ఆడ్రియన్ లె రౌక్స్(స్ట్రెంగ్త్ అండ్ కండీషనింగ్ కోచ్), దిలీప్(ఫీల్డింగ్ కోచ్), రాఘవేంద్ర ద్వివేది(త్రో డౌన్ స్పెషలిస్ట్), ఉపాధ్యాయ(లాజిస్టిక్స్ మేనేజర్), హరి(వీడియో ఎనలిస్ట్)



# ఫ్యాన్ పేజ్‌లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఇష్టపడ్డా...

## ● భారత క్రికెటర్ రింకు సింగ్



భారత క్రికెటర్ రింకు సింగ్ ఇటీవల లోక్‌సభ ఎంపీ ప్రియా సరోజ్‌తో ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వీళ్ల పెళ్లి ఉండనుంది. అయితే రింకునేమో మైదానంలో సిక్స్‌లు బాదుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. మరోవైపు అతడి కాబోయే భార్య ప్రియా ప్రజల కోసం రాజకీయల్లోకి వచ్చి ఎంపీ అయ్యింది. 2022 ఐపీఎల్‌లో మ్యాచ్ సందర్భంగా ప్రియను తొలిసారి చూసినట్లు రింకూ తెలిపారు. మ్యాచ్ కోసం ప్రియ ముంబయికి వచ్చినప్పుడు ఓ ఫ్యాన్ పేజ్‌లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఆమెను ఇష్టపడినట్లు తెలిపాడు. అలా తనకు ఆమెపై ప్రేమ మొదలైందని వెల్లడించాడు. చూడగానే ఆమెనే తనకు సరైన భాగస్వామి అనిపించిందని, కానీ ఆ విషయం చెప్పడానికి ధైర్యం సరిపోలేదని అన్నాడు. కొన్ని రోజుల తర్వాత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలను ప్రియ లైక్ చేసినట్లు గుర్తించాడట. అప్పుడు ప్రియకు మెసేజ్ చేసినట్లు చెప్పాడు.ఇక అప్పటి నుంచి ఆమెతో రోజూ మాట్లాడేవాడని అన్నాడు. ఇరువురు ఫోన్లో ప్రతిరోజు మాట్లాడుకునేవాళ్లట. అలా కొంత కాలం తర్వాత పెళ్లి చేసుకోవాలనే ఆలోచనకు వచ్చినట్లు పేర్కొన్నాడు. అనంతరం ప్రియ ఎంపీ అయ్యారు. ఆమె ఎంపీ అయ్యాక కూడా తమ మధ్య ఉన్న ప్రేమలో మాత్రం మార్పు రాలేదని రింకూ తెలిపాడు.అయితే ఎంపీగా ఆమె ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేయడం, పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం, మరోవైపు తాను కూడా వరుస క్రికెట్ మ్యాచ్‌లతో బిజీగా ఉండడం వల్ల ఇద్దరికీ సరదాగా మాట్లాడుకోడానికి సమయం దొరికేది కాదని అన్నాడు. అందుకే రాత్రి వేళల్లోనే కాసేపు మాట్లాడుకుంటామని పేర్కొన్నాడు. అలాగే కెరీర్ పరంగా అవసరమైన సమయంలో సలహాలు, సూచనలు ఇచ్చిపుచ్చుకుంటామని రింకూ అన్నాడు.జూన్ 08న లఖ్‌నవూ సెంట్రమ్ హోటల్‌లో రింకూ- ప్రియా సరోజ్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ క్రికెటర్లు ప్రవీణ్ కుమార్, పీయూష్ చావ్లా, ఉత్తరప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్ ఆర్యన్ జుయల్ హాజరయ్యారు. అలాగే పలువురు రాజకీయ నేతలు కూడా వచ్చారు. అయితే ఈ వేడుకకు బాలీవుడ్ స్టార్ హీరో, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఓనర్ షారుక్ ఖాన్‌ను కూడా రింకూ ఆహ్వానించాడు. అయితే బిజీ షెడ్యూల్ కారణంగా షారుక్ ఎంగేజ్‌మెంట్ ఈవెంట్‌కు రాలేకపోయారని రింకూ వెల్లడించాడు. ప్రియా సరోజ్ ఉత్తర్‌ప్రదేశ్ మఛ్లీషహర్ నియోజకవర్గం ఎంపీగా ఉన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆమె తండ్రికి సుదీర్ఘమైన రాజకీయ నేపథ్యం ఉంది. పలుమార్లు ఎమ్మెల్యే, ఎంపీగా సేవలు అందించారు. 2022లో ఆమె తండ్రి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ప్రియా ప్రచారంలో చురుగ్గా పాల్గొని అందరి దృష్టిలోకి వచ్చారు.

# చైనీస్, జపానీస్, థాయ్ ఫుడ్ అలవాటు చేసింది సచినే...

## ● భారత మాజీ ఓపెనింగ్ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్



భారత క్రికెట్‌లో కొందరు ఆటగాళ్లు మైదానంలోనే కాదు, బయట కూడా గొప్ప ప్రభావం చూపించారు. ఒక తరానికి స్ఫూర్తి నింపిన వారిలో కొందరు స్టార్ ప్లేయర్స్ అగ్రస్థానం దక్కించుకున్నారు. లెజండరీ ప్లేయర్స్ ఆట చూసి బ్యాట్ పట్టినవారు ఎంతమందో. ఇక వీరేంద్ర సెహ్వాగ్ కూడా అలానే వచ్చారట. ఇక ఇటీవల అతను ఓ ఇంటర్వ్యూలో చెప్పిన ఓ విషయమైతే ఇప్పుడు ఫ్యాన్స్‌లో చర్చనీయాంశమైంది. కొన్ని విషయాలు ఒక స్టార్ క్రికెటర్ చెప్పకపోతే తెలిసేది కాదని అన్నాడు. వీరేంద్ర సెహ్వాగ్‌కి భారత క్రికెట్‌లో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఓపెనింగ్ బ్యాటర్‌గా అతని రాక, అటాక్ స్టైల్‌తో మ్యాచ్ ఫ్లో ను మార్చేశాడు. 1999లో టీమ్ఇండియా తరఫున వన్డే డెబ్యూ చేసిన సెహ్వాగ్ 2001లో టెస్ట్ క్రికెట్‌లోనూ అరంగేట్రం చేశారు. చాలా తక్కువ సమయంలోనే అత్యుత్తమ ఓపెనర్ అని పిలిపించుకునే స్థాయికి చేరుకున్నాడు. సెహ్వాగ్‌కి ప్రత్యేకత ఏమిటంటే తొలి బంతి నుంచే బౌలర్లపై దాడి చేయడం. టెస్ట్‌ల్లో కూడా అదే స్టైల్‌ను కొనసాగించి, మూడు ట్రిపుల్ సెంచరీలు సాధించిన రేర్ అచీవ్‌మెంట్ ఆయనకే దక్కింది. 2008లో చెన్నైలో దక్షిణాఫ్రికా జట్టుపై చేసిన 319 పరుగులు ఇప్పటికీ అభిమానులకి గుర్తుంటాయి. వన్డేల్లో రికార్డులు మరింత ప్రత్యేకం. 2011లో ఇండోర్‌లో వెస్టిండీస్‌పై 219 పరుగులు చేసి, వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కి కెప్టెన్‌గా వ్యవహరించి, తన అగ్రెసివ్ శైలి చూపించాడు. 2015లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించే వరకు సెహ్వాగ్ భారత్ తరఫున 104 టెస్టులు, 251 వన్డేలు ఆడాడు. మొత్తం మీద సెహ్వాగ్ ఆట శైలి కొత్త తరానికి స్ఫూర్తిగా మారింది. "ఫియర్‌లెస్ బ్యాటర్" అంటే ముందుగా గుర్తుకొచ్చే పేరు సెహ్వాగ్‌దే. సెహ్వాగ్ ఎప్పుడూ సచిన్‌ను తన రోల్ మోడల్‌గా భావించేవారు. మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఆయన వద్ద నుంచి ఎన్నో నేర్చుకున్నానని చెబుతాడు. "సచిన్ దేవుడి లాంటి వ్యక్తి. నేను క్రికెట్ ఆడటానికి కారణం ఆయనే. 2001 నుంచి 2005 వరకూ ఆయన వెనకడుగు వెయ్యకపోతే నేనూ అడుగు వెయ్యలేదు. ఆయన చెప్పినట్టే నడిచాను. పబ్లిక్‌లో ఎలా ప్రవర్తించాలి, ఎలా మాట్లాడాలి, ఎలా తినాలి అన్నది సచిన్ దగ్గరే నేర్చుకున్నా" అని ఆయన చెప్పడం విశేషం. వన్డే క్రికెట్‌లో ఒక దశకంపాటు అభిమానులకు సచిన్ సెహ్వాగ్ ఓపెనింగ్ జోడీ ఫ్యాన్స్ కు కనులవిందుగా నిలిచింది. వేగంతో స్కోరు బోర్డ్‌ను ముందుకు పరుగుల పెట్టించిన ఈ జంట ఎన్నో రికార్డులు సాధించింది. వారి అనుబంధం కేవలం బ్యాటింగ్‌కే పరిమితం కాలేదు. ఒకసారి సచిన్, సెహ్వాగ్‌ను చైనీస్, జపనీస్, థాయ్ ఫుడ్ తినడానికి తీసుకెళ్లారని ఆయన స్వయంగా చెప్పారు. "ఆ సమయంలో ఆ వంటకాల గురించి నాకు ఏమాత్రం ఐడియా లేదు. కానీ సచిన్ మొదటిసారి తీసుకెళ్లి పరిచయం చేశారు. అప్పటి నుంచి ఆ అనుభవం నాకు గుర్తుండిపోయింది. నాకు తొలిసారి చైనీస్, జపానీస్, థాయ్ ఫుడ్ అలవాటు చేసింది ఆయనే" అని సెహ్వాగ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మెలోడీ కోసం మైసూరుకి?



ఆర్ఆర్ఆర్ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఎన్నో అంచనాలు పెట్టుకుని శంకర్ తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తే అది కాస్తా డిజాస్టర్ గా నిలిచింది. దీంతో తన ఆశలన్నింటినీ తన తర్వాతి సినిమాగా వస్తోన్న పెద్ది పైనే పెట్టుకున్నారు చరణ్. సుకుమార్ శిష్యుడు, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన ఈ పెద్ది సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే భారీ అంచనాలను ఏర్పరచుకుంది. పెద్దితో బుచ్చిబాబు భారీ ప్లాన్ విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం చరణ్ చాలా కష్టపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ది కోసం మేకోవర్ అవుతున్నారు చరణ్. సినిమాపై ఉన్న అంచనాలను ఏ మాత్రం తీసిపోకుండా ఈ సినిమాను రూపొందిస్తున్న బుచ్చిబాబు, ఈ మూవీతో నెక్ట్స్ లెవెల్ సక్సెస్ ను అందుకోవాలని ప్లాన్ చేశారు. పెద్ది ఫస్ట్ షాట్ కు సూపర్ రెస్పాన్స్ ఆల్రెడీ పెద్ది నుంచి ఫస్ట్ షాట్ రూపంలో ఓ చిన్న గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేయగా దానికి పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు వచ్చింది. ఈ సినిమా గురించి ఇప్పటికే చాలా మంది ప్రముఖులు ఎంతో గొప్పగా చెప్పారు. ఒక్క సిట్టింగ్ లోనే తాను సినిమాను ఓకే చేశానని కన్నడ స్టార్ హీరో పునీత్ రాజ్‌కుమార్ చెప్పగా, పెద్ది కథ తననెంతో ఎగ్జైట్ చేసిందని, ఆ ఎగ్జైట్మెంటే తనను ఈ సినిమా చేసేలా చేస్తుందని ఏఆర్ రెహమాన్ చెప్పారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా షూటింగ్ కు సంబంధించి ఓ అప్డేట్ వినిపిస్తోంది. పెద్ది సినిమాలోని ఓ సాంగ్ ను మేకర్స్ మైసూరులో ప్లాన్ చేస్తున్నారని, ఆగస్ట్ 26 లేదా 27 నుంచి ఆ సాంగ్ ను తెరకెక్కించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఈ సాంగ్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ పై తెరకెక్కించనున్నారట. వీలైనంత త్వరగా సినిమాను పూర్తి చేసి, వచ్చే ఏడాది మార్చిలో పెద్దిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు బుచ్చిబాబు

# సస్పెన్స్ థ్రిల్లర్ ‘త్రిశెంకినీ’



%ఎన్.బి.జె. ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎన్.బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా త్రిశెంకినీ. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ “మెగాస్టార్ బర్త్ డే సందర్భంగా త్రిశెంకినీ సినిమా టైటిల్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉంది.మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా”అని అన్నారు. నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఓ సరికొత్త మూవీ చేశామని తెలిపారు. నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ “ఈ చిత్రంలో జై జై మెగాస్టార్ అనే పాట రూపొందించాం. ఆ పాట మెగాభిమానులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చు. కాపీ రైట్ లేదు. మీ అందరి ఆశీర్వాదంతో మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా”అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాజేంద్రతో పాటు చిత్ర బృందం పాల్గొంది.



# రిజల్ట్ తో సంబంధం లేకుండా ఛాన్సులు

: కొంతమందికి ఎంత కష్టపడినా అవకాశాలు, సక్సెస్ అనేవి దరిచేరవు. కానీ కొంతమందికి మాత్రం కంటెంట్ తో సంబంధం లేకుండా ఛాన్సులు వస్తుంటాయి. అలాంటి వారిలో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా ఒకరు. మా నగరం సినిమాతో డైరెక్టర్ గా సక్సెస్ అయిన లోకేష్, కార్తీతో ఖైదీ సినిమా చేసి విపరీతమైన క్రేజ్ ను సంపాదించుకున్నారు. ఖైదీతో మంచి సక్సెస్ ఖైదీ సక్సెస్ చూసి ఏకంగా దళపతి విజయ్‌నే లోకేష్‌కు ఛాన్స్ ఇచ్చారు. విజయ్ తో మాస్టర్ సినిమా చేసి యావరేజ్ అనిపించుకున్న లోకేష్, ఈ సారి ఇంకాస్త పెద్ద ఛాన్సును కమల్ హాసన్ రూపంలో అందుకున్నారు. కమల్ తో లోకేష్ చేసిన విక్రమ్ సినిమా చాలా భారీ సక్సెస్ అవడంతో మరోసారి లోకేష్ ను నమ్మి విజయ్ అవకాశమిచ్చారు. ఈ సారి విజయ్ హీరోగా లియో సినిమా చేశారు లోకేష్. అంచనాలను కూల్చేసిన కూలీ భారీ అంచనాలతో వచ్చిన లియో కూడా మాస్టర్ లాగానే అనుకున్న స్థాయి కంటెంట్ ను అందించలేకపోయింది. అయినప్పటికీ లోకేష్ కు ఛాన్సులకేమీ కొదువలేదు. ఈ సారి ఏకంగా సూపర్ స్టార్ రజినీకాంత్ ను లైన్ లో పెట్టి భారీ స్టార్ క్యాస్టింగ్ తో కూలీ సినిమా చేశారు. రిలీజ్ కు ముందు భారీ అంచనాలున్న ఈ సినిమా కూడా రిలీజయ్యాక బాక్సాఫీస్ వద్ద బోల్తా పడింది. కూలీ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినప్పటికీ, ఆ సినిమాతో లోకేష్ పలు విమర్శలకు గురవుతున్నప్పటికీ ఆయన వరుస సినిమాలను లైన్ లో పెట్టారు. అందులో భాగంగానే కమల్ హాసన్, రజినీకాంత్ ఇద్దరితో ఓ మల్టీస్టారర్ ను ప్లాన్ చేస్తున్నారు లోకేష్. దాంతో పాటూ కార్తీతో ఖైదీ2 ఉండనే ఉంది. సూర్యతో రోలెక్స్ మరియు కమల్ హాసన్ తో విక్రమ్2, ఇవి కాకుండా బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తో ఓ సూపర్ హీరో ఫిల్మ్ ను కూడా లోకేష్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఇవి కాకుండా ఇండియన్ సినిమాలోని పలువురు స్టార్ హీరోలతో లోకేష్ సంప్రదింపులు జరుపుతున్నారని, టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కూడా లోకేష్ కు భారీ మొత్తంలో అడ్వాన్సులు ఇచ్చిందని అంటున్నారు. ఏదేమైనా గత రెండు సినిమాలుగా కంటెంట్ పరంగా చెప్పుకోదగ్గ సక్సెస్ లేకపోయినా స్టార్ హీరోలు మాత్రం లోకేష్ కు ఛాన్సులు ఇస్తూనే ఉన్నారు. మరి లోకేష్ అంతగా ఏం చెప్పి హీరోలను ఒప్పిస్తున్నారనేది తెలీదు.



# అనుష్క.. భలే ఛాన్సులే

తెలుగులో హీరోలతో సమానంగా స్టార్ ఇమేజ్, మార్కెట్ సంపాదించిన కథానాయికల్లో అనుష్క ఒకరు. అరుంధతి, రుద్రమదేవి, భాగమతి లాంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో ఆమె రేపిన సంచలనాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఐతే ‘బాహుబలి’ తర్వాత అనుష్క ఇంతకుముందులా రెగ్యులర్‌గా సినిమాలు చేయట్లేదు. కొన్నేళ్ల గ్యాప్ తర్వాత ‘మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి’ చిత్రంతో పలకరించిన ఆమెకు మంచి విజయమే దక్కింది. కానీ మళ్లీ గ్యాప్ తప్పలేదు. ఇప్పుడు ఆమె నుంచి ‘ఘాటి’ అనే ఇంటెన్స్ మూవీ రాబోతోంది. విలక్షణ దర్శకుడు క్రిష్ డైరెక్ట్ చేసిన చిత్రమిది. ఈ సినిమా ఎప్పుడో ర్వావాల్సింది. ఆలస్యమై సెప్టెంబరు 5న ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ఐతే కొంచెం లేటైనప్పటికీ.. ఈ సినిమాకు మంచి టైమింగే కుదిరింది. ‘మిరాయ్’ లాంటి క్రేజీ మూవీతో పోటీ పడాల్సిన సినిమాకు కాస్తా సోలో డేట్ ఖరారైంది. సెప్టెంబరు 5కే అనుకున్న ‘మిరాయ్’ వాయిదా పడిపోయింది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నా.. ఈ సినిమా పోటీ నుంచి తప్పుకుందన్నది స్పష్టం. ముందు వారం రావాల్సిన మాస్ రాజా రవితేజ చిత్రం ‘మాస్ జాతర’ కూడా వాయిదా పడింది. ఇండిపెండెన్స్ డే వీకెండ్ చిత్రాలు వార్-2, కూలీ ఆల్రెడీ డౌన్ అయిపోయాయి. ‘ఘాటి’ వచ్చే సమయానికి బాక్సాఫీస్ ఖాళీగా ఉంటుంది. ఇంత అనుకూల వాతావరణం ‘ఘాటి’కి బ్గాగా ప్లస్ అవుతుందనడంలో సందేహం లేదు. ట్రైలర్ చూస్తే ‘ఘాటి’ బలమైన కంటెంట్ ఉన్న సినిమాలాగే కనిపిస్తోంది. క్రిష్ దర్శకత్వ ప్రతిభకు, అనుష్క స్టార్ పవర్ తోడైతే.. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేయడానికి అవకాశముంది. మరి ఈ గోల్డెన్ ఛాన్స్‌ను ‘ఘాటి’ ఎంతమేర ఉపయోగించుకుంటుందో చూడాలి.



# బ్యూటీఫుల్ లవ్ సాంగ్

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలు మంచి అంచనాలు సృష్టించాయి. శుక్రవారం మేకర్స్ ఈ సిని మా నుండి డియర్ ఐరా సాంగ్‌ని రిలీజ్ చేశారు. లియాన్ జేమ్స్ డియర్ ఐరాని బ్యూటీఫుల్ లవ్ సాంగ్ గా కంపోజ్ చేశారు.శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ ఎమోషన్ని అద్భుతంగా చూపించాయి. లియోన్ జేమ్స్, కీర్తన వైద్యనాథన్ గాత్రాలు సాంగ్ ని మరింత లవ్లీగా మార్చాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా వుంది. ఈ పాటలో హీరో, హీరోయిన్‌లు నారా రోహిత్, వృతి వాఘాని అలరించారు. ఈ సాంగ్ ఇన్స్టంట్‌గా కనెక్ట్ అయి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోం ది. ఆగస్ట్ 27న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.